# ప్రజాజ్యోతి
# ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 16 | జూలై | 2025 | పేజీలు: 6



2

## వన మహోత్సవంలో అందరూ భాగాస్వాములు కావాలి



కేంద్ర ప్రభుత్వ పథకాలను

# పకడ్బందీగా అమలు చేయాలి

కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి, జూలై 15(ప్రజాజ్యోతి ) :** కేంద్ర ప్రభుత్వ పథకాలను కొమురం భీం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు.

..మిగతా 2లో

# దళితులపై ఆగని దౌర్జన్యం

- అధికారపార్టీ నేతల ఆగడాలు
- అడ్డుకునే ప్రయత్నం చేసిన దళితులపై కర్రలతో దాడికి యత్నం
- మంత్రి ఆదేశించినా లెక్కచేయని వైనం



**చెన్నూరు, జూలై 15(ప్రజాజ్యోతి ) :** దళితుల భూముల్లో అగ్రవర్ణ కులాలకు చెందిన అధికారపార్టీ నాయకుల ఆగడాలు మారుమూల ప్రాంతాల్లో రోజు రోజుకు పెరిగిపోతుండగా, మళ్ళీ దళిత నియోజకవర్గం అగ్రవర్ణ నాయకుల చేతుల్లోకి వెళ్లిందా అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోటపల్లి మండలం ఎడగట్ట గ్రామానికి చెందిన పలువురు దళితులు గ్రామ శివారులోని సర్వే నెం 19, 20, 22, 24, 25లో గల 24ఎకరాల భూమిని యాభై ఏళ్లుగా సాగు చేసుకుంటుండగా చెన్నూరు పట్టణానికి చెందిన మంత్రి ముఖ్య అనుచరుడు తన కార్యకర్తలను ఉసిగొలిపి వారు వేసిన పంటను మంగళవారం రోజున నాశనం చేసినట్లుగా దళితులు ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి స్థలంపై కోర్టులో వివాదం కొనసాగుతుండగా, ఇటీవలే బాధితులు మంత్రిని ఆశ్రయించగా వారి సాగును అడ్డుకోవద్దని ఆయన అనుచరులను ఆదేశించగా, మంత్రి మాటలు సైతం లెక్కచేయకుండా దళితుల భూముల్లోకి వెళ్ళి వారి పంటను నాశనం చేయడమే కాకుండా అడ్డుకునే ప్రయత్నం చేసిన దళితులపై దాడికి యత్నించిన పలు వీడియోలు సామజిక మాధ్యమంలో చక్కర్లు కొట్టడంతో మంత్రి అనుచరుల తీరుపై స్థానికంగా విమర్శలు జోరుగా వెల్లువెత్తాయి. అధికారపార్టీ నాయకుల ఆగడాలపై కోటపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని, అధికారపార్టీ నాయకుల దౌర్జన్యంపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పందించి తమను ఆదుకొని, తమ భూమిని ఆక్రమించే కుట్ర చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భాదితులు కోరుతున్నారు.


6

## ఆయిల్ ఫామ్ సాగు లాభాదాయకమైన పంట

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

## ఇంద్ర మహిళ శక్తి సంబరాలు ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వ హించాలి

జిల్లా డిఆర్డిఏ అడిషనల్ ఏపీ డిజాదవ్ గోవిందరావు


5


6

## బీసీ, ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించండి

- జిల్లాలో దారుణమైన పరిస్థితుల్లో అట్టడుగు వర్గాలు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కన్వీనర్ డా.విశారదన్ మహరాజ్
- జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా
- విద్యా, వైద్యం, భూమి, ఇళ్ల ఉపాధి అందించాలి
- పరిష్కరించని పక్షంలో దశల వారీగా ఉద్యమం

# కేంద్ర ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజక వర్గాల శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, కోవ లక్ష్మి, అదనపు ఎస్. పి. చిత్తరంజన్, కేంద్ర మంత్రి వ్యక్తిగత కార్యదర్శి భరత్ లతో కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని, నిర్ణీత సమయంలో పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను జిల్లాలో అమలు చేసేందుకు, అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 117 ఆస్పిరేషనల్ జిల్లాలను గుర్తించిందని, ఆసిఫాబాద్ జిల్లా కూడా ఆస్పిరేషనల్ జిల్లాకు ఎంపికైందని తెలిపారు. ప్రధానమంత్రి సంకల్పం ప్రకారం ప్రతి ఆస్పిరేషనల్ జిల్లాలో నీతి అయోగ్ ద్వారా గిరిజనులకు మౌలిక వసతులు కల్పన కొరకు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రతి ఆస్పిరేషనల్ ప్రాంతంలో కేంద్ర మంత్రులు పర్యటించి అమలు చేస్తున్న పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రధానమంత్రి జన్ మం పథకంలో



భాగంగా పి. వి. టి. జి. గిరిజనుల గ్రామాలలో మౌలిక వసతులు ఇండ్లు, త్రాగునీరు రహ దారులు వైద్య సేవలు సామాజిక భవనాలు నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ జల్ మిషన్ క్రింద శుద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద అర్హులైన వారందరికీ 100 రోజులు పనిని కల్పించాలని, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద మంజూరైన రహదారుల పనులు త్వరగా పూర్తిచేయాలని, ప్రధానమంత్రి సమ్మన్ యోజన ప్రధానమంత్రి కిసాన్ క్రింద అర్హులైన ప్రతి లబ్ధిదారులకి ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద డైరీ ఫామ్ క్యాటల్ చెట్ల నిర్మాణాలు చేపట్టాలని, పోషణ్ అభియాన్ క్రింద గర్భిణులు, బాలింతలు, బరువు, ఎత్తు తక్కువ ఉన్న వారిని గుర్తించి వారికి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. స్వచ్ఛ అంగన్ వాడి కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనకు అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో 100 శాతం వైద్యులు, నర్సు లు, సిబ్బంది ఖాళీలు లేకుండా భక్తి చేయాలని అర్హులైన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద ఇండ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రధాన మంత్రి జన్ మన్ క్రింద పి.వి.టి.జి. లు 3 వేల 500 కుటుంబాలకు అందరికీ నివాస గృహాలు నిర్మించాలని తెలిపారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న కేంద్రమంత్రికి అధికా రులు స్వాగతం పలికారు అనంతరం శ్యాం ప్రసాద్ ముఖర్జీ మిషన్ కింద నిర్మించిన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి రీడింగ్ గదులు, లైబ్రరీ గది మినరల్ వాటర్ ప్లాంట్లను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులను గ్రంథాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు సందర్భంగా గ్రంథాల యంలో కల్పిస్తున్న సౌకర్యాలతో కేంద్రమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. పోటి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జనకాపూర్ లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇండ్ల భవనాన్ని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అర్హులైన నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేస్తున్నామని ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని తుంపెల్లి గ్రామంలో జాతీయ జెండా మిషన్ క్రింద అందిస్తున్న శుద్ధ నీటి ట్యాంకును పరిశీలించారు. గ్రామంలోని



ఇగురపు లక్ష్మి ఇంటిని సందర్శించి శుద్ధ జలం అందుతున్న వివరాలను యజ మానితో మాట్లాడి తెలుసుకున్నారు. ఉదయం, సాయంత్రం శుద్ధమైన త్రాగునీటిని అందించాలని అధికా రులను ఆదేశించారు కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎంపీ జి.నగేష్



**బజార్ హత్నూర్, జూలై 15(ప్రజాజ్యోతి ) :** బజార్ హత్నూర్ మండలంలోని డెడ్రా గ్రామం లో మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంపీ గోడం నగేష్ విసృతంగా పర్యటన చేసి అక్కడి సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెల్సుకొన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలునాటారు. ఎంపీతో పాటుగా ఎట్టంరాములు, ఏ పి ఓ శ్రీనివాస్,కొత్త శంకర్, నానం రమణ, అల్కె గణేష్, బొడ్డు భోజన్న, తాటిపెల్లిరాజు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్



**బోథ్, జూలై 15 (ప్రజాజ్యోతి):** 18 సం,,నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి అని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ తెలిపారు ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో మన బాధ్యత అని కావున ప్రతీ ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు నమోదు చేయాలి అని తెలిపారు ఒకవేళ ఓటు హక్కు లేని వారు సంబంధిత బి ఎల్ ఓ లకు ఇవ్వాలి అని లేదా మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాయలం లో ఇచ్చిన ఉచితంగా నమోదు చేస్తాం అని తెలిపారు ఓటు హక్కు కి పదవ తరగతి మెమో (ఉంటే), ఆధార్ కార్డ్,ఫోటో మరియు ఇంట్లో ఒకరి ఓటర్ ఐడి కార్డ్ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం లో ఇస్తే ఉచితంగా అప్లై చేస్తాం అని తెలిపారు కావున ఈ అవకాశం వినియోగించుకోగలరు అని కోరారు ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు శివ,సిద్దు, నిఖిల్, సాయి గణేష్,లక్కి తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు గ్రామ ప్రయోజనాలకే భూ సర్వే

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 15 (ప్రజాజ్యోతి):** గ్రామహద్దు శివారు ప్రాంతాలను సాంకేతికంగా గుర్తించడానికి భూ సర్వేలను చేపడుతున్నామని ప్రజలు అపోహతో ఆందోళన చెందవద్దని ఆర్డిఓ రత్న కళ్యాణి అన్నారు . కడెం మండలం నచ్చన ఎల్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఈ సర్వే ప్రక్రియను మంగళవారం ఆమె పరిశీలించారు కేవలం గ్రామ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ సర్వే నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు 25 సంవత్సరంలో అటవీశాఖ భూములను పునారావాస గ్రామ ప్రయోజనాల కోసం డి నోటిఫై చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించమన్నారు రాంపూర్ మైసంపేట గ్రామాల ప్రజలకు న్యాయంగా చట్టపరంగా భూములను పంచేందుకు అర్హులను గుర్తించమన్నారు ఈ సర్వేపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలన్నారు భూ



హద్దులను గుర్తించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## వన మహోత్సవంలో అందరూ భాగాస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 15 (ప్రజాజ్యోతి):** యుద్ధ ప్రాతిపదికన చేపడుతు న్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. నార్నూర్ మోడల్ స్కూల్లో డిఆర్డిఓ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వన మహోత్సవం కార్యక్రమం లో 500 మొక్కలు సామూహిక కార్యక్రమంలో, ఏకలవ్య స్కూ ల్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మొక్కలు నాటా రు.పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమై న గాలి, ఆహ్లాదకర పర్యావర ణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వన మహో త్సవం కార్యక్రమంలో అంద రూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నార్నూరు మండలం లో విస్తృ తంగా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మొక్కలు మోడల్ స్కూల్, ఏకలవ్య స్కూల్ లో మొక్కలు నాటా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ మొక్కలు నా టాల్సిన ఆవశ్యకత గురించి ఎ వరికి వారు గుర్తిస్తూ, విధిగా మొక్కలు నాటాలని సూచిం చారు. మొక్కల వల్ల పర్యావర ణ సమతుల్యం కాపాడడంతో పాటు పచ్చదనం పెరిగి సకా లంలో వర్షాలు కురుస్తాయని, జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు. ఇది మనకే



కాకుండా మన భవిష్యత్ తరాలకు కూ డా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టు కుని ప్రభుత్వం మొక్కల పెంప కానికి ప్రాధాన్యతను ఇస్తూ పె ద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోం దన్నారు. ప్రభుత్వ సంకల్పాని కి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి పరిరక్షణకు కృషి చేయా లని సూచించారు. ఈ కార్యక్ర మంలో డి ఆ ర్ డిఓ రవిందర్, ప్రధానోపాధ్యాయులు, ఉపా ద్యాయులు, ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి సమునా పరీక్ష పత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్ రాజర్షి షా

## వ్యవసాయ శాఖ, ఇఫ్కో వారి ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్, నానో డిఏపిపై అవగాహన



**నార్నూర్ , జూలై 15 (ప్రజాజ్యోతి):** ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కో–ఆపరేటివ్ లిమిటెడ్ మంగళవారం నార్నూర్ రైతు వేదిక లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని భూసార పరిరక్షణ పథకం , భూసార పరీక్ష విశ్లేషణ పత్రం రైతులకు అందజేశారు . అవగాహన సదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి:. శ్రీధర్ స్వామి , జిల్లా ఉద్యాన వన అధికారి: సుధాకర్, వ్యవసాయ కళాశాల అసోసియేట్ శ్రీధర్ చౌహాన్ , సీనియర్ శాస్త్రవేత్త : డాక్టర్. రాజశేఖర్, సాయిల్ సయిన్స్ 'ప్రొఫెసర్ : ప్రవీణ్ కుమార్–, %rea=rr% రవీందర్, తాసిల్దార్ రాజలింగం గంగా సింగ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రైతులందరు మట్టి పరీక్షలు చేయించుకోవాలని,పరీక్షల అనుసారం ఎరువులు వాడలని తెలిపారు. త్వరలోనే ప్రతీ గ్రామం లో చెస్తామని, అట్టి ప్రొగారికు రైతలలు రావలని కోరారు. సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ అంటే, రైతుల భూమి యొక్క ఆరోగ్య స్థితిని తెలుసుకోవడానికి, నేల పరీక్షలు నిర్వహించి, ప్రతి రైతుకు వ్యక్తికరించిన మట్టి ఆరోగ్య కార్డులను అందించడం. ఈ కార్డులలో, నేల యొక్క బలాలు, బలహీనతలు, సూక్ష్మపోషకాల లోపాలు , పంటలకు అవసరమైన ఎరువుల సిఫార్సులు ఉంటాయి. నేల పరీక్షల ద్వారా, భూమిలో ఉన్న పోషక పదార్థాల స్థాయిలు, విలువ, సేంద్రియ పదార్థాల శాతం వంటి ముఖ్యమైన విషయాలను తెలుసుకోవచ్చు. నేల ఆరోగ్య కార్డులో పంటలకు అవసరమైన ఎరువుల సిఫార్సులు ఉంటాయి, తద్వారా రైతులు అవసరమైన మొత్తంలో మాత్రమే ఎరువులను ఉపయోగించవచ్చు, ఇది అధిక ఖర్చులను తగ్గిస్తుంది మరియు భూమి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సరైన ఎరువుల వాడకం మరియు భూమి నిర్వహణ ద్వారా పంటల ఉత్పాదకతను పెంచవచ్చు. అవసరమైన దానికంటే ఎక్కువ ఎరువులు వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుంది, సాయిల్ హెల్త్ కార్డుల ద్వారా ఎరువుల వాడకం తగ్గించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు. అధిక దిగుబడి మరియు ఖర్చులను తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడానికి సహాయపడుతుంది. రైతులు సాయిల్ హెల్త్ కార్డులలో ఇచ్చిన సిఫార్సులను అనుసరించి పంటలను సాగు చేయడానికి అవసరమైన సలహాలు మరియు మార్గదర్శకత్వం అందిస్తారు.

# ప్లాస్టిక్ వాడకం వద్దే వద్దు.. బట్ట బ్యాగులే ముద్దు

**ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి**

**ప్లాస్టిక్‌తో ఆరోగ్యానికి అనర్థం**

**ప్లాస్టిక్‌తో ప్రకృతి ప్రతి పాణికి ప్రమాదమే**

**ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**



**బోథ్, జూలై 15 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని వారసంతలో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను గూర్చి మంగళవారం ఎంపీడీవో ఎల్ రమేష్ వ్యాపారస్తులకు, కొనుగోలు దారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు, ప్రజారోగ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వాడ కం వల్ల పర్యావరణానికే కాదు సమస్త జీవ ప్రాణకోటికి దానితో హాని తప్ప మేలు ఎప్పటికీ జరగదని పేర్కొన్నారు. ముఖ్యంగా నీటివనరులకు, సాగుభూములకు, ప్రజారోగ్యానికి జరిగే నష్టాలను గూర్చి వివరించారు. ఇదే క్రమంలో ప్లాస్టిక్ కవర్లు వాడకుండా కూరగాయలు కొనుగోలు చేసిన విమల అనే మహిళను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కు దూరంగా ఉన్నందుకు ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఓ, అతుల్ కుమార్ , ఈవో అంజయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది ఫహీం, గంగయ్య, మని, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో వన మహోత్సవం

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలి**

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 15 (ప్రజాజ్యోతి):** జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భవిష్యత్ తరాలకు సురక్షిత పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బుద్ధ విహార్‌లో బుద్ధుని విగ్రహ స్థాపన



**వాంకిడి , జూలై 15(ప్రజాజ్యోతి ) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ని బుద్ధ విహార్ లో మంగళవారం సాయంత్రం భగవాన్ గౌతమ్ బుద్ధుని విగ్రహాన్ని పరం పూజ బదంతే బంతే భరద్వాజ్ ఆధ్వర్యంలో ఘనంగా స్థాపన జరిగినది. ఈ సందర్భంగా బుద్ధుని ప్రతిమను జ్యోతిబాపూలే సంక్షేమ సంఘం భవనం నుండి జాతీయ రహదారి మీదుగా లోకి బౌద్ధ మంత్ర ల మధ్య చేర్చిన బౌదుపాసకులు ఉపాసికాలు బుద్ధుని ప్రార్థన లు ఆలపించారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహిస్తున్న 34వ వర్ష వాస్ కార్యక్రమాల్లో భాగంగా ఆరవ రోజు భగవాన్ గౌతమ్ బుద్ధుని పంచలోహ ప్రతిమను బుద్ధ విహార్ లో స్థాపించినట్లు భారతీయ బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మావులుర్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, గౌరవ అధ్యక్షులు జై రామ్ ఉప్రే, ఉపాధ్యక్షులు,దుర్గం సునీల్, శ్యామ్ రావు దొండుజి దుర్గే,కార్యదర్శి రోషను ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజి దుర్గే,రామ బాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగు బాయి,విత్త బాయి,కాలబాయి, కృపా వాణి, నాయకులు దుర్గం మనోజ్, చింటూ, స్వాగత్, వివేక్, అన్నారావు, భీమ్ రావు, లడ్డు,రమేష్ , మనోజ్, నూతన్, ప్రసాద్, ప్రశాంత్ జాడే,తదితరులు పాల్గొన్నారు.

# నార్నూర్‌లో ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రాం

**ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 15 (ప్రజాజ్యోతి):** ఇంగ్లీష్ ఫౌండేషన్ లర్నింగ్ ప్రోగ్రాం జిల్లా కలెక్టర్ మంగళ వారం ఆస్పిరేషనల్ బ్లాక్ నార్నూర్‌లో ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో భాగంగా మండలం లోని ప్రాథమిక పాఠశాలలో చ దువుతున్న ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి పిల్లలకు ఆంగ్లం చాలా చక్కగా అభ్య సించేలా ప్రత్యేకంగా ఒక పుస్త కాన్ని తయారు చేయించి దాని కి అనుగుణంగా పిల్లలకు ఆం గ్లము బోధించేలా శిక్షణను ప్రా థమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఆంగ్లం బోధించే ఉపా ధ్యాయులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఈపు స్తకంను విడుదల చేశారు. పుస్తక రచయితలు అజయ్, అ న్వర్, సవిత ఆంగ్ల ఉపాధ్య యులు , రిసోర్స్ పర్సన్స్ గత సంవత్సరం ఏప్రిల్ లో పిల్లల లోని ఆంగ్ల పరిజ్ఞానాన్ని పరీ క్షించడానికి పరీక్ష నిర్వహించి పిల్లల స్థాయిని బట్టి ఈ పుస్తక రూప కల్పన చేశారు. ఈ పుస్తకం వారు ఆంగ్లంలో బాగా రాణించడానికి దోహద పడుతుం దని, ఉన్నత విద్య కై పునాదిగా నిలుస్తుందని రచయితలు తెలిపారు.



# డివన్ పట్టాలపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 15 (ప్రజాజ్యోతి):** అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని డి వన్ పట్టాల జారీపై మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రెవె న్యూ, సర్వే శాఖ అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, డి వన్ పట్టాలపై క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవ హరించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిం చాలని సూచించారు. భూ హక్కులపై స్పష్టత కలిగేలా దరఖాస్తుల పరిశీలనలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను భూభారతి పోర్టల్‌లో వెంటనే అప్డేట్ చేయాలని, పెండింగ్‌లో ఎక్కువ అప్లికేషన్లను త్వరి తగతిన డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లకు సూచిం చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దారు, సర్వే శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మతల్లి కళ్యాణం

## కుటుంబ సమేతంగా హాజరై పూజలు నిర్వహించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 15 (ప్రజాజ్యోతి):** బట్టి సవర్గాం గౌడ గీత కర్మిక సంఘం, దుబ్బగూడ గ్రామస్తు ల ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్ల మ్మ తల్లి కళ్యాణం కార్యక్రమా న్ని మంగళవారం ఘనంగా ని ర్వహించారు. గత ఐదు రోజు లుగా ఎంతో వైభవంగా పూజా ది కార్యక్రమాలని నిర్వహిస్తూ నేడు ఎల్లమ్మ తల్లి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. తెలంగాణ కిసాన్ కాం గ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సతీ సమేతంగా హాజరై కల్యాణం లో పాల్గొన్నారు. వందలాంది మంది భక్తులు హాజరై అమ్మ వారి సేవలో తరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ మన చారిత్రక సం ప్రదాయాలను తెలుసు కోవ డంతో పాటు వాటిని ఆచరించ డం ఎంతో సంతోషంగా ఉంద న్నారు. అంతరించిపోతున్న ఎ ల్లమ్మ ఒగ్గు కథలు, జానపద కళలకు జీవం పోసేలా ఆధ్యా త్మికతను పెంపొందించే ఇలాం టి కార్యక్రమాలు చేపట్టడం ఏం టో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాం గ్రెస్ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, భూపతి గౌడ్, పరశురా మ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దినేష్ , అక్షయ్, నాగరాజ్ గౌడ్, దేవేం దర్ గౌడ్, సాయి చైతన్య గౌడ్, నరేష్ గౌడ్, రమేష్ గౌడ్ ఆది లాబాద్ గౌడ కులస్థులు పాల్గొ న్నారు.

# ప్రభుత్వ పాఠశాల సమస్యకు పరిష్కారం

- మైదానన్ని సొంత నిధులతో బాగు చేసిన ఉమేష్
- కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు



**బోథ్, జూలై 15 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణ, మైదానం చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారి విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన తన సొంత నిధులతో పాఠశాల ఆవరణను, మైదానాన్ని చదును చేయించి ఎర్రవరం పోయించి బాగు చేయించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను దూరం చేశారు. ఆయనకు విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపి



అభినందించారు. సొంత నిధులతో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఒక్క మాట చెప్పగానే సమస్యను పరిష్కరించడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్య ర్థులు ఆయనకు ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మక ద్రోహం చేసి మోసం చేసిన ఘటనలో ఒకరిపై కేసు

- ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్
- బాధితుడికి రూ.90 వేలు నష్టం
- అమ్మ ఆరోగ్యం బాలేదని 90 వేలు తీసుకెళ్లి, కారు కొదవ పె ట్టి, బాధితుడికి తెలవకుండా కారును ఇతరులకు అమ్మి మో సం

**ఆదిలాబాద్ బ్యూరో జూలై 15 (ప్రజాజ్యోతి):** నమ్మక ద్రోహం చేసి మోసం చే సిన ఘటనలో ఒకరిపై కేసు న మోదు చేసినట్లు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సిఐ పి.సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలా బాద్ ఒకటో పట్టణ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం....బాధితుడు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన




షేక్ ఇర్ఫాన్ షేక్ మన్నాన్ భు క్తాపూర్ లో నివసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలో వ్యాపారం చేస్తున్న వ్యక్తి, మంగళవారం ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో నిందితుడు రోహిత్ షిండే పై ఫిర్యాదు చేస్తూ, గత కొన్ని రోజుల క్రితం నిందితుడు తన అమ్మకు ఆరోగ్యం బాగోలేదని బాధితుల వద్ద 90 వేల రూపాయలను తీసుకొని తన యొక్క కారును కుదవ పెట్టి రెండు నెలల్లో తిరిగి ఇస్తా ను అని చెప్పి నమ్మబలికి అతనికి నమ్మకద్రోహం చేసి మోసం చేశా డని ఫిర్యాదు చేశారు. ఒక రోజు బాధితునికి తెలియ కుం డా ఆదిలాబాద్ మున్సిపాలిటీ వద్ద రోడ్డుపై ఉన్న వాహనాన్ని రోహిత్ షిండే తీసుకెళ్లి ఇతరు లకు అమ్మి వేయడం జరిగింద ని, తన డబ్బులు తిరిగి ఇవ్వా లని అడిగిన ఎడల తనని బె దిరించి డబ్బులు ఇవ్వను అని బెదిరించడంతో, ఇన్ని రోజులు భయంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదని, మంగళవారం తనపై పోలీ సులకు సంప్రదించి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడిపై తగు చర్యలు తీసుకొని తనకు న్యా యం చేయాలని బాధితులు కోరాడు. ఈ విష యమై ఆదిలా బాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టే షన్ లో నిందితుడు రోహిత్ షిండే పై కేసు నమోదు చేసి వి చారణ చేపడుతున్నట్లు ఆది లాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలిపారు.

# మా భూములు ఇతరులకి ఇస్తే ఊరుకోం

## పునరావాస గ్రామస్తులు హెచ్చరిక



**కడెం, జూలై 15 (ప్రజాజ్యోతి):** తమ భూములు ఇతరులకు కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని పునరావాస గ్రామాల ప్రజలు హెచ్చరించారు. నిర్మల్ జిల్లా కడెం మండలం కొత్త మద్దిపడిగ శివారులో మైసంపేట్, రాంపూర్ గ్రామాల ప్రజలకు పు నరావాసం కల్పించారు. పున రావాస గ్రామాలకు చెందిన 94 మంది లబ్ధిదారులకు వ్యవసాయ భూములు పంపిణీ చేయడానికి మంగళవారం అటవీ, పోలీస్, రెవెన్యూ అధికారులు వ్యవసాయ భూమి వద్దకు వెళ్లారు. వెళ్లిన అధికారులతో నచ్చన్ ఎల్లాపూర్, గొండ్ గూడ రైతులు వాగ్వాదానికి దిగారు. నిర్మల్ ఆర్డీవో రత్న కళ్యాణి, ఎ ఫ్ డిఓ రేవంత్ చంద్ర ఆధ్వర్యంలో అటవీ అధికారులు రెవెన్యూ అధికారులతో కలిసి వారు పంపిణీ చేయనున్న, రె వెన్యూ భూములకు హద్దు రాళ్ళు వేస్తుండగా, గోండుగూడ రైతులు రెవెన్యూ, అటవీ అధి కారుల కాళ్ళు మొక్కతూ కాళ్ళ మీద పడ్డారు. తమ గ్రామాల భూములు వారికి ఎందుకు ఇస్తారని, అధికారులు పంపిణీ చెసే భూమిని గతంలో తాము అటవీ భూమి కొట్టుకొని సాగు చేస్తున్న తరుణంలో తమపై కేసులు సైతం నమోదు అయ్యాయని, ఆ కేసులు ఎదు ర్కొంటు న్నామని, ఈ భూమిలో పట్టాలు ఇస్తే తమకే ఇవ్వాలం టూ రైతులు ప్రాదేయ పడ్డారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మా ప్రాణాలు పోయినా తాము ఆ భూములను వదులు కోమని అన్నారు. మైసంపేట్, రాంపూర్ పునరావాస రెండు గిరిజన గ్రామాల ప్రజలను అ ధికారులు హద్దులు చూపెడ తాము రమ్మని పిలవడంతో నచ్చన్ ఎల్లాపూర్ గోండు గూడ గిరిజన రైతులు, రాంపూర్, మైసంపేట్ పునరావాస గ్రామాల గిరిజన రైతులు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అయితే అధికారులు ఎంత చె ప్పినా వినకపోవడంతో రెండు రోజుల తర్వాత మళ్లీ హద్దులు ఏర్పాటు పూర్తి చేస్తామని అధి కారులు తెలిపారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈ ఓ



**బెజ్జూర్, జూలై15 (ప్రజాజ్యోతి):** మండలంలోని సోమినిగ్రామంలోని మండల పరిషత్తు పాఠశాలను మంగళవారం ఎంఈఓ సునిత అకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిం చాలని, మెనూ ప్రకారం ఆహారం అందిం చాలని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంద్రం బిక్షమయ్య. నాయకులు ఆత్రం సాయి, లంగారి శ్రీనివాస్ దుర్గం శంకర్ దందేర ఇస్తారి కోరెత సత్యం, ఉపాధ్యాయులు ఉన్నారు.

# కుట్టు మిషన్లను పంపిణీ చేసిన ఎంపీ జి.నగేష్




**బజార్ హత్నూర్,జూలై 15 (ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ మండలం కేంద్రంలో రైతు వేదికలో కుట్టు మిషన్లు పంపిణీ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ మంగళవారం రోజు కేంద్ర ప్రభుత్వ సంస్థల ఓఎన్జీసీ ద్వారా మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. బజార్హత్నూర్ మండలంలోని 18 గ్రామాలకు చెందిన కుట్టు పని శిక్షణ పొందిన వారికి 270 కుట్టుమిషన్లను బజార్ హత్నూర్ లోని తిరుమల ఫంక్షన్ హాల్లో ఒఎన్జీసీ సంస్థ సభ్యులు మృత్యుంజయతో కలసి లబ్ధిదారులకు పంచారు. ఈసందర్భంగా ఎంపి జి నగేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు ఆర్థిక స్వావలంబన పొందుటకు,వారికి తోడ్పాటు అందించడానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని కుట్టుమిషన్లను ఇవ్వడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు , బజార్ హత్నూర్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, బోథ్ అధ్యక్షులు బోరే రవి,బిజెపి నాయకులు అల్క గణేష్ నానం రమణ, కొత్త శంకర్, వామన్ గిత్తే,మురళీ, సుఖ దేవ్, లక్కం శంకర్, రాజేశ్వర్, ఎట్టం రాములు, రమణ పలువురు బిజెపి కార్యకర్తలు, యువకులు, పలువురు మహిళలు, మాజీ ఎంపీపీ అజడే జయశ్రీ, ఈశ్వర్, నాగరావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం పాఠశాలల విద్యార్థులలకు ట్యాబ్ లు పంచారు. మోదీ ప్రభుత్వం కు మీరంతా అండగా ఉండాలి అప్పుడే మన దేశం ఇంకా ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు.



# పాలిసెట్ మొదటి విడతలో 18,984 సీట్ల కేటాయింపు

**రామకృష్ణాపూర్, జూలై 15(ప్రజాజ్యోతి ) :** తెలంగాణ పాలిసెట్-2025 మొదటి విడత అడ్మిషన్లకు సంబంధించిన వెబ్ ఆధారిత కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపు వివరాలను సాంకేతిక విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది. విద్యా సంవత్సరం 2025-2026కు డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కౌన్సెలింగ్ మొదటివిడతలో 18,984 మంది విద్యార్థులు సీట్లు పొందారు. ఇందులో ప్రయివేటులో 7529 కాగా, ప్రభుత్వ కాలేజీల్లో 1,1455 సీట్లు భర్తీ అయ్యాయి. పాలిసెట్ 2025లో 80.949 మంది అర్హత సాధించగా, 20,811 మంది విద్యార్థులు ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. మొత్తం ఆప్షన్ల సంఖ్య 4,75,690 కాగా వందశాతం సీట్లు నిండిన సంస్థలు మొతంతం 6 ఉన్నాయి. అందులో 5 ప్రభుత్వ, 1 ప్రైవేట్ అన్ఎయిడెడ్ సంస్థలున్నాయి. ఈడబ్ల్యూఎస్ కోటా కింద 713 సీట్లు భర్తీ అయ్యాయి.

**జులై 31న తరగతులు ప్రారంభం:**

ఎన్ సీసీ, స్పోర్ట్స్ వంటి స్పెషల్ కేటగిరీ సీట్లు తుది విడత కౌన్సిలింగ్‌లో కేటాయిస్తారు. అభ్యర్థులు తమ అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఫీజు చెల్లించాలి. జూలై 18 లోపు ఫీజు చెల్లించని వారికి లేదా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని వారికి అలాట్‌మెంట్ రద్దవుతుంది. ఫీజు చెల్లింపు అభ్యర్థులు, తల్లిదండ్రుల స్వంత బ్యాంక్ ఖాతాల నుండి చేయాలి. ఏదైనా రీఫండ్‌లు ఉంటే అదే ఖాతాకు జమ చేయబడతాయి. సెల్ఫ్ రిపోర్టింగ్ సిస్టమ్ ద్వారా అడ్మిషన్ నిర్ధారించుకోవడం తప్పనిసరి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అభ్యర్థులు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం దగ్గర్లోని హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించాలి. తుది విడత కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాత అభ్యర్థులు జూలై 28 నుండి జూలై 30 వరకు అలాట్ అయిన కాలేజీల్లో వ్యక్తిగతంగా రిపోర్ట్ చేయాలి. ప్రస్తుత అలాట్‌మెంట్‌తో సంతృప్తి చెందిన వారు మళ్లీ ఆప్షన్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. కానీ కాలేజీల్లో వ్యక్తిగతంగా రిపోర్ట్ చేసి బయోమెట్రిక్ ద్వారా హాజరును నమోదు చేసుకోవాలి. ఎన్‌సిసి, స్పోర్ట్స్ కోటా కింద రిజర్వేషన్ క్లెయిమ్ చేసుకునే అభ్యర్థులు తుది విడత కౌన్సిలింగ్‌లో ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. విద్యా సంవత్సరం జూలై 28 న ప్రారంభమవుతుంది. ఓరియంటేషన్ జూలై 28 నుంచి 30 వరకు ఉంటుంది. తరగతులు జూలై 31 నుండి ప్రారంభమవుతాయి. అంతర్గత స్లైడింగ్ (కాలేజీల్లో బ్రాంచ్ మార్పు) ఆగస్టు 2 నుంచి ఆగస్టు 3 వరకు ఉంటుంది. దీనికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుంది. సీటు రద్దు చేయాలనుకుంటే https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ క్యాన్సిలేషన్ ఆఫ్ అలాటెడ్ సీట్ ఆప్షన్‌ను ఉపయోగించాలి. సీటు రద్దు చేసుకుంటే తదుపరి కౌన్సిలింగ్‌లో పాల్గొనడానికి అనుమతించరు. పూర్తి వివరాలకోసం విద్యార్థులు వెబ్‌సైట్‌లో సంప్రదించవచ్చు.

# మొక్కలు నాటిన జాయింట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**ఖానాపూర్, జూలై 15 (ప్రజాజ్యోతి):** వన మహోత్సవం సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల ఆదరణ కలెక్టర్ ఫైజాన్ హైమద్ స్థానిక విద్యార్థులు ఉపాధ్యాయులు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు పట్టణంలోని కొమరం భీమ్ చౌరస్తాలో గల గ్రీన్ ఫీల్డ్ స్టేడియం తో పాటు పలుచోట్ల వనమోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు ఇందులో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు రా సత్యం మున్సిపల్ మేనేజర్ సురేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అనంతరం స్థానిక బస్టాండ్ ను సందర్శించి అక్కడ పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు కప్పట్ ఎప్పటికప్పుడు ప్రాంగణాన్ని శుద్ధి చేయాలని స్థానికులకు ఇబ్బందులు కలకుండా ఆర్టీసీ సిబ్బంది మెలగాలని కంట్రోలర్ పోశెట్టిని కి సూచించారు పరిసరాల పరిశుభ్రతకు మున్సిపల్ శాఖ తరపున పర్యవేక్షణంచాలని కమిషనర్ సుందర్ సింగ్ ను ఆదేశించారు.

# ఇంద్ర మహిళ శక్తి సంబరాలు ఘనంగా నిర్వ హించాలి

- సంఘంలో లేని మహిళలను సంఘంలో చేర్చాలి
- 15 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న కిషోర్ బాలికతో కొత్త సంఘాలు ఏర్పాటు చే యాలి
- 60 సంవత్సరాలు దాటిన వృ ద్ధ మహిళలతో నూతన సం ఘాలు ఏర్పాటు చేయాలి
- జిల్లా డిఆర్డిఏ అ డిషనల్ ఏపీ డి జాదవ్ గోవిందరావు



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 15 (ప్రజాజ్యోతి):** ఇంద్ర మహిళా శక్తి సంబరాలు ప్రతి గ్రామంలో ఘనంగా జరు పుకోవాలని, సంఘంలో లేని మహిళ లను సంఘంలో చేర్చా లని, 15 నుంచి 18 సంవత్స రాల లోపు ఉన్న కిషోర్ బాలిక లతో పాటు కొత్త సంఘాలు ఏ ర్పాటు చేయాలని, 60 సంవ త్సరాలు దాటిన వృద్ధ మహిళలతో నూతన సంఘా లు ఏర్పాటు చేయాలని ఆదిలాబా ద్ జిల్లా డిఆర్డిఏ అడిషనల్ ఏపీ డి జాదవ గోవిందరావు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండల కేంద్రం లోని మండల మహిళా సమాఖ్య కార్యాల యంలో ఇంద్రా మహి ళా శక్తి సంబరాలు కార్యక్ర మాలు అమలుపై మంగళవారం డి ఆర్డిఏ అడిషనల్ ఏపీడి జాద వ్ గోవిందరావు మండల ప్రత్యే క అధికారి డిపిఎం జాడీ మల్లే ష్, ఏపీఎం, సీసీ లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఏపీ డి గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక బ లోపేతం కోసం ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమాల అమలుపై స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలోని ప్రతి గ్రా మంలో ఇంద్ర మహిళా శక్తి కా ర్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న ప్రతి పథకంపై గ్రామీణ ప్రాంతాల్లోనే పేద, నిరుపేద, ఎ స్సీ, ఎస్టీ, బిసి ఆర్థికంగా వెను కబడిన మహిళలకు అవగాహ న కల్పించాలని అన్నారు. సం ఘంలో లేని మహి ళలను సం ఘంలో చేర్పించి వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలని అ న్నారు. 60 సంవత్సరాలు పై బడిన వృద్ధ మహిళలతో ప్ర త్యేక స్వయం సహాక సంఘా లు ఏర్పాటు చేసి వారికి కూడా ఆర్థిక తోడ్పాటు కోసం కృషి చేయాలని అన్నారు. 15 నుంచి 18 సంవత్సరాలు ఉన్న కి షోర్ బాలికలతో నూతన సం ఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర పేదరిక నిర్మూ లన సంస్థ నుంచి వచ్చిన సిఐ ఎఫ్ కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ సీఈఓ జారీచేసిన గైడ్లై న్స్ ప్రకారం గ్రౌండింగ్ చేయాల ని సీసీలను కోరారు. మదర్ యూనిట్ బ్యాక్ అండ్ పౌల్ట్రీ పౌల్ట్రీ ఫార్మ్ కొరకు లబ్ధిదారు లను గుర్తించి గ్రౌండ్ కోసం సి ద్ధంగా ఉండాలని అన్నారు.పాఠశాల వారీగా కుట్టిన బట్టల ను పాఠశాలలో సంబంధించిన హెడ్మాస్టర్ కు హ్యాండ్ వర్క్ చే యాలని అన్నారు. పీఎం ఎఫ్ ఎం ఈ ప్రధానమంత్రి ఫార్ములై జేషన్ ఆఫ్ ఎంటర్ ప్యూనర్ ప్రతి ఒక్క సిసి టార్గెట్ ను తీసు కొని ప్రాసెస్ చేయాలని అన్నా రు. ఎంటర్ప్రైజ్ ఎన్ టి డాటా పూర్తి చేయాలని, స్త్రీ నిధిలో ఓడిఎన్ పి ఏ ఉన్న సంఘాల నుంచి రికవరీ చేసి మొండి బ కాయిలను తగ్గించాలని అన్నా రు. సంఘాలకు గత సంవత్స రం 2024 ఏప్రిల్ నుంచి నుంచి 25 మార్చి 31 వరకు. స్వయం సహాయక సంఘాలకు మంజూ రైన వడ్డీలను ప్రతి ఒక్క సం ఘానికి తెలియ జేయాలని కోరారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన కు సంస్థ మహిళల సాధికారత కోసం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షే మ పథకాలను పేదలను, నిరు పేదలకు చేరి విధంగా క్షేత్రస్థా యిలో వివోఏసీసీలు ముఖ్య పాత్ర వహించాలని అన్నారు. ఆ విషయంలో మండల స్పెష ల్ అధికారి జాడి మల్లేష్ ఏపీ ఎంఐ సారమేష్ సీసీలు సంతోష్ కిషన్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 15 (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఇచ్చోడ, సిరి కొండ మండల కేంద్రాలలో ప లు బాధ్యత కుటుంబాలను మంగళవారం పరామర్శించారు. సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న పెద్ద నాన్న కుమారు డు ఎగిడి నడిపి మల్లేష్ ఇటీ వల మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న ఎం పి నగే ష్ మంగళవారం వారి కుటుం బ సభ్యులను పరామర్శించారు. అనంతరం సిరికొండ మాజీ కో ఆప్షన్ మెంబర్ ఇక్బాల్ తం డ్రి కీ. శే. సమద్ మంగళవారం తెల్లవారుజామున మృతి చెం దారు. వారి కుటుంబ సభ్యులని జి. ఎంపీ నగేష్ పరామర్శించారు. ఎంపితో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు, వామన్ గిత్తే, టీ.గంగా ధ ర్, బాలాజీ, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలో సోమవారం మృతి చెందిన మసూద్ కు టుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మసూద్ మృతికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. ఎంపి తో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు, నాయకులు వామన్, బిజెపి మం డల పార్టీ అధ్యక్షుడు టీ.రమే ష్, గంగాధర్, పాండు రంగ్, మహేందర్ తదితరులు పాల్గొ న్నారు.

# అనుమానాస్పద స్థితిలో హెల్త్ సూపర్ వైజర్ మృతి





**ఇచ్చోడ రూరల్, జూలై 15 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల వద్ద ఒకరు అనుమాన స్పద స్థితిలో మృతి చెందారు. సొనాల పిహెచ్ సి లో హెల్త్ సూపర్ వైజర్ గా పని చేస్తున్న జాదవ్ దేవిదాస్ సో మవారం మధ్యాహ్నం 12,:45 గంటల నిమిషాలకు ,కిరణా దుకాణంకు వెళ్తానని ఇంట్లో చె ప్పి బయటకు వెళ్ళినాడు. మ ధ్యాహ్నం 1:30 అయినా దేవి దాస్ ఇంటికి రాక పోయేసరికి భార్య వనిత కనబడుటలేదని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చే శారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశా రు. మంగళవారం ఇచ్చోడ లో ని టిటిడబ్ల్యూ ఆర్ జె సి ప్రహ రీ గోడ ప్రక్కన ఎవరో గుర్తుతెలి యని వ్యక్తి చనిపోయి ఉన్నారని, సమాచారం రాగా వెళ్లి చూడగా జాదవ్ దేవిదాస్ పు రుగుల మందు తాగి చనిపో యి ఉన్నాడని, చనిపోవడానికి గల కారణాలు తెలుసుకోగా ఆ రోగ్య పరిస్థితి బాగాలేక చని పోయినట్టు తెలిసిందని, భార్య జాదవ్ వనిత ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసి దర్యాప్తు చే స్తున్నట్లు ఇచ్చోడ పోలీసులు తెలిపారు.



జీవో 49ని రద్దు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా కార్పొరేట్ హైవే సహాయ మంత్రి హర్ష మల్హోత్రకి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

# బీసీ, ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించండి

- జిల్లాలో దారుణమైన పరిస్థితుల్లో అట్టడుగు వర్గాలు
- బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్
- జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా
- విద్యా, వైద్యం,భూమి, ఇళ్లు ఉ పాధి అందించాలి
- పరిష్కరించని పక్షంలో దశల వారీగా ఉద్యమం




20)**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 15 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో రెండు నెలల పాటు జరిగిన మా భూ మి రథయాత్రలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సమస్యలు దారుణంగా కనిపించాయని ఆ సమస్యల ను పరిష్కరించాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీన ర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాల యం ఎదుట మా భూమి రథ యాత్ర సమస్యలను జిల్లా కలె క్టర్ కు తెలిపేందుకు ధర్నా కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో అనేక ర కాల సమస్యలను 15 మండ లాలను జరుగుతూ గమనిం చామని ఆ సమస్యలను పరి ష్కరించాలని ప్రజలను విన తులు తేల్చుకున్నట్లు పేర్కొ న్నారు. జిల్లాలో పోడు భూము ల సమస్యతో అటవీశాఖ అధి కారులు రైతులను వేధింపుల కు గురి చేస్తున్నారని, కనీసం ఇళ్లు లేని పరిస్థితులలో బల హీన వర్గాల ప్రజలు ఉన్నార న్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఇప్పటి వరకు పరిహారాలు అందించ లేదని, కిడ్నీ వ్యాధితో బాధప డుతున్న గ్రామాలు ఉన్నాయ న్నారు. గతంలో ప్రభుత్వాలు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం భూమిని కేటాయిస్తే కజ్జర్ల గ్రా మంలో అక్రమ కేసులు పెట్టి బ లహీన వర్గాలకు భయభ్రాంతు లకు గురిచేస్తున్నారన్నారు. విద్యా,వైద్యం నాణ్యత లోకం గా ఉందని, ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి స్థాయి చికిత్సలు అందక ప్రజ లు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని పేర్కొన్నారు. ప్రతి సగ టు మనిషికి విద్యా, వైద్యం, ఇళ్లు, భూమి, ఉపాధి ప్రభుత్వ మే కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అనేక సమ స్యలు జిల్లా కలెక్టర్ 30 రోజు ల్లో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దుశల వా రీ గా ఉద్యమాన్ని ఉదృతం చే స్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం గేటు వద్ద బయటాయించి నిరసన తెలి పారు.అధికారులు అందుబా టులో లేకపోవడం ద్వారా రో డ్డుపై బైఠాయించి నిరసన తెలి పారు. అనంతరం ఆర్డీవో కా ర్యాలయ ఏవో నిజం నరేందర్ కు వినతి పత్రాన్ని అందజేశా రు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసు కెళ్లి సమస్యలు పరిష్కరించా లని ఆయనని కోరారు. ఈ కా ర్యక్రమంలో బీసీ, ఎస్సీ , ఎస్టీ జేఏసీ నాయకులు ఉదారి నా రాయణ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణే ష్, జిల్లా ఉపాధ్యక్షురాలు దర్శ నాల సుష్మ, ఏనుగు శ్యామల, ఎల్మల మంజూష, గంగామణి, వివిధ మండల నాయకులు సంతోష్ , గణేష్, నవీన్, గంగ న్న , శివకుమార్, శ్రీకాంత్, దే వేందర్, శేఖర్, లక్ష్మణ్, రాజేశ్వ ర్, వైష్ణవి, ఒమన్న,, తదితరు లు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు లాభాదాయకమైన పంట

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్‌లో మొక్కలు నాటిన కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 15 (ప్రజాజ్యోతి):** ఆయిల్ ఫామ్ సాగు వల్ల అనే క లాభాలు ఉన్నాయని, రైతు లు ఆ పంట సాగుకు ఆసక్తి చూపాలని, అంతర్ పంటగా ఇతర పంటలు కూడా సాగు చేయవచ్చు అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఆదిలా బాద్ జిల్లా నార్నూర్ మండలం తడిహత్నూర్ గ్రామం లో మం గళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా వనమహోత్సవంలో భాగం గా ఆయిల్ పామ్ మొక్కలు నాటి ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ను జిల్లా వ్యాప్తంగా 80 ఎకరాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 25 మంది రైతులు సుమారు 400 0 మొక్కలను తమ పంట నా టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయిల్ పామ్ గురించి మాట్లాడుతూ "ఆయిల్ పామ్ సాగు లాభదా యకంగా ఉంటుందని, ప్రభు త్వం మొక్కలు, బిందు సేద్య పరికరాల పై రైతులకి రాయితీ లను అందిస్తుందని ,తోట ని ర్వాహణ, అంతర పంటల యాజమాన్యం కొరకు 4200 ఒక ఎకరానికి, నాలుగు సంవ త్సరాల పాటు అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తెలి పారు.

**నార్నూర్ ని హార్టికల్చర్ హబ్ గా తీర్చిద్దెందుకు ఉద్యాన శాఖ ధృడ సంకల్పం**

నీతి అయోగ్ (అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం -ఎబిపి) కింద నా ర్నూర్ మండలం అభివృద్ధిలో ముందడుగు వేస్తోంది. ఈ మా ర్గంలో ఉద్యాన వన శాఖ కీల కపాత్ర పోషిస్తోంది. రైతుల ఆ దాయాన్ని పెంచే, పోషకాహార భద్రత కల్పించే దిశగా పలు ప థకాల ద్వారా శాఖ ముందుకు సాగుతోంది. గత 3 సంవత్సర ములుగా ఉద్యాన శాఖ ద్వారా రాయతీలు రైతులకి అందిచ బడ్డాయి. ఎన్ ఎం ఈఓ-ఓపి పథకం ద్వారా దాదాపు 100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టబడింది. ఇందుకోసం 27 మంది రైతులకు సుమారు రూ.14 లక్షల ప్రోత్సాహక రా యితీ మంజూరైంది. ఎం ఐ పి పథకం కింద, 124 ఎకరాల్లో బిందు సేద్యం ద్వారా సాగు ప్రోత్సహించబడింది. ఇందు కోసం రైతులు రూ.25 లక్షల రాయితీ పొందారు. ఎం ఐ డి ఎచ్ పథకం కింద, 5 ఎకరాల్లో అరటి సాగు చేపట్టబడుతుంది. ఈ కార్యక్ర మంలో, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర, జిల్లా ఉద్యాన, పట్టు ప రిశ్రమ అధికారి ఎస్. సుధాక ర్, డి ఏ ఓ శ్రీధర్ స్వామి, డి ఆర్ డి ఓ పిడి రవీందర్ రాథోడ్, ఎమ్మార్వో, ఉద్యాన, వ్యవ సాయ అధికారులు, ఫ్రీ అని క్యూ కంపెనీ డీజీఎం మల్లేశ్వ ర రావు, సిబ్బంది బిందు సేద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

### 2025-26 సంవత్సరానికి ప్రణాళిక

100 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం,10 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ సాగు ప్రోత్సా హం,తుంపర సేద్యం , బిందు సేద్యం పై ప్రత్యేక దృష్టి. ఈ ప్రణాళికను అమలు పరచే దిశగా ఆసక్తి ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రా రంభమైంది. అలాగే, రైతులకు అవగాహన కల్పించేందుకు పలు అవగాహన కార్యక్రమా లు డి ఎచ్ ఎస్ ఓ అదిలాబాద్ ప్రత్యేక చొరవతో నిర్వహించ బడుతున్నాయి.



# సంస్థ అభివృద్ధికి పాటుపడాలి జిఎం దేవేందర్



**మందమర్రి, జూలై 15(ప్రజాజ్యోతి ) :** భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలనీ జిఎం దేవేందర్ అన్నారు. ప్రస్తుత ఉద్యోగుల తల్లిదండ్రులు విధులు నిర్వహించిన సమయంలో ఉన్న పరిస్థితులు నేడు లేవు అని అన్నారు. కాసిపేట ఒకటి, రెండోవ గనులలో కనీసం నూరు మస్టర్లు చేయని, గైర్హాజరు ఉద్యోగులకు జనరల్ మేనేజర్ జి. దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని అన్నారు. గైర్హాజరు ఉద్యోగుల తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమ యంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ లో 214 మందికి గాను 74 మంది గైర్హాజరు ఉద్యోగులు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, కేకే డిస్పెన్సరీ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కందుల శ్రీనివాస్, సింగరేణి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మల్లెపూల నరసయ్య



**బజార్ హత్నూర్, జూలై 15(ప్రజాజ్యోతి ) :** బజార్ హత్నూర్ కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నేత మల్లెపూల నరసయ్య వినయ, విధేయత,సౌమ్యుడు మితభాషి, నిబద్ధత కలిగిన, మల్లెపూల నరసయ్యకు ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులయ్యారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు చేసిన సేవకు గుర్తింపు పొందినట్లు అయినది. రెండు సార్లు జడ్పీటీసీ గాకూడా మంచి సేవలు అందించారు.ఈ మెరకు పలువురు ఆయనకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి

## విద్యా రంగాన్ని మెరుగు పరుస్తున్నాం

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్



**కడెం, జూలై 15 (ప్రజాజ్యోతి):** రైతన్నల సంక్షేమమే ధ్యేయం గా రాష్ట్ర ప్రభుత్వం కృషి చే స్తోందని, సాగు కోసం ఉపయో గించే నీటి వృదా కాకుండా పొ దుపు గా వాడుకోవాలని ఖా నాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కడెం ప్రాజెక్టు ఎడమ కాలువ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రై తులు ఖరీఫ్ సీజన్ లో సకాలం లో పంటలను పండించాలన్నారు. కడెం ప్రాజెక్టు మరమ్మతు లకు రాష్ట్ర ప్రభుత్వం 9కోట్ల 46 లక్షలు ఖర్చుచేసిందన్నారు. త్వరలో పూడికను తొలిగిస్తామని తెలిపారు. రోడ్డుకు మరమత్తులు చేపడతామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్య లు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనం తరం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందించిన డబుల్ బెడ్ రూం ఇళ్లవద్ద సెప్టిక్ ట్యాంక్ పనులకు భూమి పూజ చేశారు.తదనంతరం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోలార్ పెన్సిగ్ పనుల కు భూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని మెరుగుపరచడానికి పాఠశాల, కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.